గంజాయి విక్రేతలపై మరింత నిఘా

ఎల్లమ్మగుండం చెరువు పరిసరాల్లో డ్రోన్‌తో పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

- రాత్రివేళ ల్లో యువకులు అనవసరంగా బయటికి రావద్దు
- రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా
- పెద్దపల్లిలో అర్ధరాత్రి పర్యటన

పెద్దపల్లి టౌన్, మార్చి27: గంజాయి నియంత్రణకు ఇక నుంచి మరింత నిఘా ఉంటుందని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. గంజాయి, మద్యం విక్రేయించే వారిపై డ్రోన్ ద్వారా నిఘా ఉంటుందన్నారు. బుధవారం అర్ధరాత్రి సీసీ జిల్లా కేంద్రంలోని సీపీ పర్యటించారు. సాగర్ రోడ్, ఎల్లమ్మగుండం చెరువు, ఏటీఎం సెంటర్లను పరిశీలించారు. అర్ధరాత్రి బయట తిరుగుతున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. పోలీసులు పెట్రోలింగ్‌తోపాటు రాత్రివేళ అనుమానాస్పదంగా తిరుగుతున్నవారిపై నిఘా మరింత పెంచాలని సూచించారు. ఏటీఎం సెంటర్ల వద్ద డూటీలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. యువకులు రాత్రివేళ్లలో అనవసరంగా బయటకు రావొద్దని సూచించారు. సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

వడ్కాపూర్‌లో పల్లె ప్రకృతి వనం ధ్వంసం

వడ్కాపూర్‌లో ధ్వంసమైన బృహత్ పల్లె ప్రకృతి వనం

జూలపల్లి, మార్చి 27 : వడ్కాపూర్‌లో బృహత్ 'పల్లె ప్రకృతి వనం' ధ్వంసం చేశారు. రోడ్డు విస్తరణ పేరుతో పచ్చదనానికి పాతరేశారు. పర్యావరణ పరిరక్షణ, ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి వనం కనుమరుగైంది. కాచాపూర్ నుంచి జూలపల్లి దాకా డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు అప్పటి బీఆర్ఎస్ సర్కార్ 2023-2024లో రూ. 19.80 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ క్రమంలో సదరు గుత్తేదారు రోడ్డు విస్తరణకు వనం చుట్టూ పాతిన సిమెంట్ స్తంభాలు విరగగొట్టి ఇనుప ముళ్ల కంచె, మొక్కలు, చెట్లు తొలగించాడు. ఎస్సారెస్పీ డీ-83 ప్రధాన కాలువ పరిధిలోని 9ఆర్ ఉప కాలువ పక్కన 2021-2022 లో ఈజీఎస్ కింద దాదాపు రూ. లక్ష ఖర్చు చేసి 2 వేల మొక్కలు నాటి కాపాడుతున్నారు. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన వనం ఉనికి కోల్పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినా ఎందుకు చర్యల తీసుకోవడం లేదంటూ ప్రకృతి ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. పల్లె ప్రకృతి వనం తొలగింపు విషయం తమ దృష్టికి రాలేదనీ, ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఎంపీడీవో పద్మజ వెల్లడించారు.

ట్రక్కు పట్టివేత

ధర్మారం,మార్చి27: పరిమితికి మించి మసాలా సరుకులను ట్రక్కులో తరలిస్తుండగా ధర్మారం లో పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం సమయంలో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ చేస్తుండగా ఓ ట్రక్కును ఆపి తనిఖీ చేశారు. ట్రక్కు కర్ణాటక నుంచి మంచిర్యాలకు పరిమితికి మించి పాన్ మసాలాలు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. ట్రక్కును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చర్యల కోసం జిల్లా వాణిజ్య శాఖకు పంపినట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

మంథని : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

ధర్మారం: పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

మంథని, మార్చి 27: కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లకు బిల్లులు మంజూరు చేయకుండా అన్యాయం చేస్తున్నదని మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ మండిపడ్డారు .మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కనవేన శ్రీనివాస్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మాజీ సర్పంచ్‌లను రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సార్లు ముందస్తుగా అరెస్టు చేయించిందని ఆరోపించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేస్తామని చెప్పడమే తప్ప ఆచరణలో పెట్టడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకుంటే ఆందోలనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు అలుగువెల్లి స్వరూపవీరారెడ్డి, పుట్ట వెంకటమ్మ రామయ్య,ఎరుకల తిరుపతమ్మ రవి ఉన్నారు.

రామగిరి, మార్చి 27: నాగెపల్లి మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, సర్పంచ్‌లో ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం ఓదెలును పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా అరెస్టు చేయించడం సరికాదని వారు పేర్కొన్నారు. శ్రీధర్‌బాబు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శాసనసభలో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని, ఇప్పుడు అధికారంలోకి రాగానే స్పందించడం లేదన్నారు .స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వ విధానాలను ఎండగడుతామని స్పష్టం చేశారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

ధర్మారం,మార్చి27: మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పెండింగ్ బిల్లులు కోసం ఉద్యమిస్తున్న తమను అరెస్ట్ చేయడం అక్రమమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

సుల్తానాబాద్, మార్చి 27 : సుల్తానాబాద్ పోలీసులు మండలంలోని పలువురు మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఇందులో సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు వీరగోని సుజాతరమేష్‌గౌడ్, మోరపెల్లి మోహన్‌రెడ్డి, మోలూగూరి వెంకటలక్ష్మీఅంజయ్యగౌడ్, కొయ్యడ స్వప్న అరుణ్, కల్వల శ్రావణ్ తదితరులున్నారు.

పెద్దపల్లి టౌన్, మార్చి27: చలో అసెంబ్లీకి సిద్ధమైన మాజీ సర్పంచ్‌లను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మండలంలోని కన్నం జై, మారేడుకొండ, పర్శ అశోక్, కనగర్తి, కారుపాకల సంపత్, పెద్దబోంకూర్, తీగల సదయ్య, హన్మంతునిపేట, తండేగ సంజీవరెడ్డి, రాంపల్లి, దాట్ల సదయ్య, కుర్మపల్లికి చెందిన మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తుపైన విడుదల చేశారు. ఇక్కడ ఏఎస్ఐ రామస్వామి, బ్లూకోట్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఉన్నారు.

నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పెద్దపల్లి, మార్చి 27: జిల్లాలో సెర్ప్ కింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ సూచించారు. గురువారం సెర్ప్ కార్యక్రమాల పై సెర్ప్ సీఈవో డీ దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపీ కొనుగోలు కేంద్రాలను 33 నుంచి 50 శాతానికి పెంచాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. దివ్యాంగులకు యూడీఐడీ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని సూచించారు. వీసీలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబాద్, మంథని రహదారి వద్ద మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే స్థల ఎంపిక చేసి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. వీసీలో కలెక్టర్‌తో పాటు టీఆర్‌డీవో ఎం కాళిందిని, అడిషనల్ డీఆర్‌డీవో రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో యువత ముందు ఉండాలి

పెద్దపల్లి, మార్చి27: సమాజ సేవలో యువత ముందు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపు నిచ్చారు. కలెక్టరేట్‌లో బోస్ ఫెలోషిప్ వలంటీర్లు చేపట్టిన యంగ్ ఓరిటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు. బోస్ ఫెలోషిప్ కార్యక్రమం కింద 8 నెలల నుంచి వలంటీర్లుగా పనిచేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లాలో ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రాథమిక తరగతి విద్యార్థులకు వివిధ ఆక్టివిటీస్ ద్వారా విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకొని దేశానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. సమాజానికి మంచి చేసే కార్యక్రమాలను చేపట్టే యువతకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం ఎప్పుడూ అందించడానికి ముందు ఉంటామని తెలిపారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గొప్ప విజయాలు సాధించాలని, సమాజ శ్రేయస్సు కోసం మరింత ఉన్నతమైన కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు, ప్రాథమిక తరగతి పిల్లలు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. కార్యక్రమంలో డీఈవో డీ మాధవి, పీఎం షేక్, యంగ్ ఓరెటర్ విద్యార్థిని విద్యార్థులు, బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ ప్లాంట్‌పై అసెంబ్లీలో చర్చ

జ్యోతినగర్(రామగుండం), మార్చి 27: రామగుండంలోని 800మెగావాట్ల కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి సన్నాహాలు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో చర్చించారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్లాంటు ఏర్పాటుపై మాట్లాడారు. కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఇచ్చిన హామీ మేరకు సన్నాహాలు చేయాలని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి..ఎంపీ

ఎన్టీపీసీ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం పార్లమెంట్‌లో ప్రస్తావించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

మిత్రుడి కుటుంబానికి రూ. లక్ష సాయం

కనుకయ్య కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న మిత్రులు

పెద్దపల్లి/పెద్దపల్లి రూరల్, మార్చి27: 1994-95 బ్యాచ్ పదో తరగతి స్నేహితులందరూ కలిసి తమ తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచారు. పెద్దపల్లికి చెందిన ముత్యాల కనుకయ్య ట్రినిటి స్కూల్‌లో చదివాడు. ఇటీవల అతను మృతి చెందాడు. తొటి మిత్రులంతా కలిసి గురువారం అతని కుటుంబానికి రూ. లక్ష సాయం అందించారు. అతని కుమారుడికి 8 నుంచి10వ తరగతి వరకు నోబెల్ స్కూల్‌లో ఉచితంగా విద్యనందిస్తానని ఆ స్కూల్ కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజ్ ముందుకు వచ్చారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, కాకతీయ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, తబ్రేజ్, శ్రీకాంత్, రాజేందర్ సింగ్, దయాకర్, ఇనుగంటి సంతోష్ రావు, సత్యం, మనోహర్, బజ్జురి సురేశ్, మహేందర్, రజనీకాంత్, పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

పూజల్లో పాల్గొన్న భక్తులు

జూలపల్లి, మార్చి 27 : కుమ్మరికుంటలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ తొలి వార్షికోత్సవం గురువారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆలయంలో హోమాలు, అభిషేకాలు చేశారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దిడ్డి శంకరయ్య అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్ రావు, పంచాయతీ కార్యదర్శులు సింగిరెడ్డి మోహన్, పిల్లల మర్రి విజయ్‌కుమార్, నాయకులు కొత్త మల్లేశం, కుంట రాజేశ్వర్‌రెడ్డి, కామ రాజు, శాతళ్ల కాంతయ్య, ఓరుగంటి రవీందర్‌రావు, సాదుల రాజయ్య పాల్గొన్నారు.

బకాయిలు ఒకేసారి చెల్లిస్తే వడ్డీ మాఫీ

కోల్‌సిటీ, మార్చి 27: ఈ నెల 31లోగా ఆస్తి పన్ను బకాయిలను ఏక మొత్తంలో ఒకేసారి చెల్లిస్తేనే వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద 90 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుందని రామగుండం నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులను ఈనెల 31లోగా అన్ని వ్యాపార సంస్థలు చెల్లించాలని సూచించారు. ఏప్రిల్ 1, 2025 నుంచి 25 శాతం అపరాధ రుసుం అమలు కానున్నట్లు తెలిపారు.

మత్స్య అభివృద్ధి మండలి ఏర్పాటుకు వినతి

గోదావరిఖని, మార్చి 27: గోదావరి తీరంలో ప్రత్యేక మత్స్య అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మత్స్య అభివృద్ధి మండలి ఏర్పాటుతో గోదావరికి ఇరువైపులా విస్తరించుకున్న చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి అంసెబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పుడున్న వేలాది మంది మత్స్యకారులతో పాటు అదనంగా దాదాపు మరో 35వేల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు ఉంటాయని వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 27: ఈ నెల 21,22 తేదీల్లో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా రౌండ్ పోటీల్లో పదిమంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి ఏ సాంబశివరావు తెలిపారు. వీరు హైదరాబాద్ ఘట్‌కేసర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు గురువారం వెళ్లినట్లు పేర్కొన్నారు. విజేతల కు ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎం నరేశ్, డాక్టర్ కిరణ్మయి, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ జీ సుబ్బారావు, లైబ్రేరియన్ డాక్టర్ పీ శంకరయ్య, శారద, సవిత, శ్రీదేవి, ఉషారాణి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

మంథని వాసికి జాతీయ స్థాయి అవార్డు

మంథని, మార్చి 27: మంథని వాసి జాతీయ స్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. మంథనికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సువర్ణ ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌లోని జై సూర్య పొట్టి శ్రీరాములు హోమియోపతి మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు.లక్నోలో హోమియో విజయ్ 2.0 నేషనల్ కాన్ఫిరెన్స్‌లో అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును లక్నోలో ఎమ్మెల్సీ, యూపీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుప్ గుప్తా, ఎన్‌సీహెచ్ మెంబర్ డాక్టర్ ఆనంద్ చతుర్వేది, సీసీహెచ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రాంజిసింగ్, ఎన్ఐహెచ్ మాజీ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌సింగ్ సమక్షంలో అందుకున్నారు. ప్రవీణ్ కుమార్‌కు జాతీయ స్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డు రావడంపై మంథని వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇన్నోవేషన్ సెల్‌లో ట్రినిటీకి భాగస్వామ్యం

పెద్దపల్లి కమాన్, మార్చి 27 : ఇన్నోవేషన్ సంస్కృతిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్థాపించిన తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ)లో ఇన్నోవేటర్లు, స్టార్టప్‌లు రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 18 కళాశాలలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ, పీజీ కళాశాలకు స్థానం లభించినట్లు ప్రిన్సిపాల్ నీతారెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ట్రినిటీ కళాశాల తరుపున వైస్ ప్రిన్సిపాల్ రాంచందర్ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులతో ఒప్పందం పత్రాలను (ఎంఓయూఎస్) మార్చుకున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

HOUSE FOR SALE

★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బార్ అసోసియేషన్ కార్యవర్గాలు

మంథని, మార్చి 27: మంథని బార్ అసోసియేషన్‌కు గురువారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడిగా కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా విజయ్ కుమార్, కోశాధికారిగా రాచర్ల రాజేందర్, లైబ్రరీ సెక్రెటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా ఆర్ల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంతోష్, షబానా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పాపయ్య పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ పాలక వర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నంది మేడారం బార్ కార్యవర్గం

ధర్మారం,మార్చి27: నంది మేడారంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం లింగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా భీసవేని మల్లీశ్వరి,జనరల్ సెక్రెటరీగా ఈదుల ప్రదీప్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా పురాణం సందీప్ కుమార్, ట్రెజరర్ గా ఆకారి రాజేశం, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా భీమారపు సంపత్, సీనియర్ ఈసీ మెంబర్స్‌గా నారా అశోక్ రెడ్డి,బొట్ల లక్ష్మీ నర్సయ్య ఎన్నిక కాగా వీరిని తోటి న్యాయవాదులు సన్మానించారు.

మానేరు వాగులోంచి మట్టి తరలింపు

ఓదెల, మార్చి 27: రూపునారాయణపేట గ్రామ శివారు మానేరు వాగు నుంచి టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు పరిసర రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ చెక్ డ్యాం నిర్మాణ పనుల కోసమని ఏలాంటి అనుమతులు లేకుండా ఎక్స్‌కవేటర్ పెట్టి టిప్పర్లలో మట్టిని తీసుకువెళ్లుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. మానేరు వాగులో ఇసుకను పక్కకు తోసి బావి మాదిరిగా లోతైన ప్రదేశం నుంచి మట్టిని తరలిస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా ఎవరు సరైన సమాధానం చెప్పక తమకు తెలియదని పేర్కొంటున్నారు. మానేరు వాగులోంచి మట్టి అక్రమ తరలింపును వెంటనే ఆపాలని రైతులు కోరుతున్నారు.

లారీలో మట్టి నింపుతున్న ఎక్స్‌కవేటర్

మట్టి తరలింపును అడ్డుకోవాలి

పెద్దపల్లి టౌన్, మార్చి27: కొత్తపల్లిలో నిల్వ చేసిన మట్టిని రాత్రికి రాత్రే లారీలల్లో అక్రమంగా తరలిస్తున్నారని, దీనిని అడ్డుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టే ముక్కుల సురేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లిలోని తన నివాసంలో చేసి మాట్లాడారు. కొత్తపల్లి నుంచి 10 రోజులుగా మట్టి అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మట్టి రవాణాను అరికట్టాలని కోరారు. మట్టి రవాణను అరికట్టకుంటే న్యాయ శాఖ ద్వారా పోరాడుతానని తెలిపారు.

మల్టీపర్పస్ వర్కర్ మృతి

కాల్వశ్రీరాంపూర్, మార్చి27: ఇద్లాపూర్ జీపీ లో మల్టీపర్పస్ వర్కర్ గా పని చేస్తున్న యాలాల సురేశ్(35) అనారోగ్యం బారిన పడి గురువారం మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన సురేశ్ కొంత కాలంగా జీపీ లో మల్టీ పర్స్ వర్కర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అనారోగ్యం తో బాధపడుతున్న సురేశ్ ఆర్థిక పరిస్థితి బాగా లేక ఆసుపత్రికి వెళ్లలేక ఇంటి వద్దనే చికిత్స చేయించుకున్నాడు. కాగా సురేశ్ ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం పెద్దపల్లికి, అక్కడి నుంచి కరీంనగర్ దవాఖాన కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య స్రవంతి,కుమార్తె శ్రీశ్రిత, కుమారులు మహిమాన్విత్, హార్దిక్ ఉన్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆర్థిక సాయం

మల్టీపర్పస్ వర్కర్ సురేశ్ కుటుంబాన్ని ఎంపీవో కిరణ్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు పరామర్శించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వ పరంగా దహనసంస్కారాల నిమిత్తం రూ.10వేలు అందించారు. ఇక్కడ జీపీ ప్రత్యేకాధికారి కోర్నెల్, కార్యదర్శులు రాజు, సందీప్ తో పాటు పలువురు ఉన్నారు.

ఆహార భద్రతలో ఆర్ఎఫ్‌సీఎల్ ముఖ్యపాత్ర

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 27: ఆర్ఎఫ్‌సీఎల్ ప్రాజెక్టు యూరియా ఆహార భద్రత కల్పనలో ముఖ్యపాత్ర పోషిస్తున్నట్లు సీజీఎం ఉదయ్ రాజహంస పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి రైల్వేల ద్వారా 400 రేక్‌ల యూరియాను రవాణా చేయగా, బుధవారం రాత్రి తెలంగాణ వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి 400వ రవాణా గూడ్స్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ, పొరుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 11.70 లక్షల మెట్రిక్ టన్నుల వేపపూత ఉన్న యూరియాను సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. యూరియా ఉత్పత్తి, రవాణాపై హర్షం వ్యక్తం చేసిన సీజీఎం జిల్లా, రాష్ట్ర పరిపాలన శాఖ, కేంద్ర రసాయన, ఎరువుల మంత్రిత్వశాఖ, భారతీయ రైల్వే, వాటాదారులకు ధన్యవాదాలు తెలిపారు.

ఆర్జీ -3 ఓసీపీ -2లో బ్లాస్టింగ్ నిలిపివేయాలని రాస్తారోకో

రామగిరి, మార్చి 27: రామగుండం 3 ఏరియా ఓసీపీ- 2 విస్తరణలో భాగంగా చేపడు